EGD. NO. M. 3152 — వెల 3 అణాలు — ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 50
★
14—12—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# కాళేశ్వరరావు విరమణతో ఒకక్రొత్తపరిణామం

## కమ్యూనిస్టు హరీంద్రనాధ్‌కు ★ ★ చుక్కెదురు ★ ★

కాళాశ్వరరావు విజయవాడ నియోజకవర్గం అసెంబ్లీ పోటీనుండి విరమించుకోవడంతో ఒక క్రొత్త పరిణామం ఏర్పడింది. రాజకీయ వాగాడంబరు లందరకు ఇది ఏ అభ్యర్థికి లాభకరకం అనేది చర్చనీయాంశం.

నిజంగా అనారోగ్యం కారణంగానే కాళాశ్వ అభ్యర్థిత్వమును ఉపసంహరించుకున్నారనడంలో ఏసందేహంలేదు. ఆయన సామి సేవను చేసేనాటికే జబ్బుగావుంటే, ఆనాడు డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తి సామిసేవను ఆయనకు బదులు దాఖలుచేసారు.

ఐనా కొందరు రాజకీయ కారణాలుకూడా లాయర్లు పరిశాళంగారి దగ్గరకు వెళ్లడం, ఆయన యీ వినయాన్నే వినడానికి విముఖత చూపించారని అంటారు.

ఏమయితేనేం కాళాశ్వ నిలబడాలనేవచ్చిన సలహాలను మించి అనారోగ్యం కలిగేసరికి ఆయన ఉపసంహారించుకోవడం జరిగింది. భారతీదేవిగారి పార్లమెంటు సీటుకువిజయవాడలో ఓట్లు సంపాదించగల అభ్యర్థిత్వము లోప మేమయింది కాళాశ్వ ఉపసంహారణవల్ల అంటారు కొందరు. కాని తన తప్పు లేకుండా, కొంద ట్లోనే చెప్పేవాడు ప్రజాపార్టీ ఛైర్మన్ చలపతిరావు (పార్లమెంటుకు తులసీరావును పెట్టకుండా భారతీదేవిగార్ని బలపరచటం

## పార్లమెంటు అభ్యర్థివిషయములో చలపతిరావుకుచిక్కు!

ఆలోచిస్తారు. అసలు ఆయన కాంగ్రెసుకు రాజీనామాయిచ్చి, స్వతంత్రంగా (ఆంధ్ర ప్రాంతం పేరులో) నిలబడడానికి అన్నివిధాలా ప్రోత్సహించిన పెద్దలొక్కొక్కరే, 'నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష' అని పాట ప్రారంభించారట.

సహాయపడతారనుకొన్న కార్మిక వాయుక బృందం భరించరాని బరువు అయింది ఆర్థికంగా. విద్యార్థులు మనుకునే క్లీడర్లు ఒక్కొక్కరు ఒక్కొక్క దారిన పట్టారు.

అసలు నామినేషన్లకు ముందు కాళాశ్వకి ప్రజాపార్టీ టిక్కెట్టు యివ్వించాలని కొందరు అన్నివిధాలా మంచిదని) అయినా పంతులు మొండిగా తులసీరావును తెచ్చి తలమీద పెట్టాడు. పాపం!

కాళాశ్వ ఉపసంహారణవల్ల విజయవాద బుద్ధిజీవులచిక్కు తేలిపోయినట్లయింది. చలపతిరావు, కాళాశ్వలమధ్య సరిపడటం గాకుండా పోయిందివారికి. సి. వి. రెడ్డి ప్రభృతుల హిందూసభవర్గంకూడ రామరాజ్య పరిషత్తువారికి చలపతిరావునే బలపరచగలరట!

కమ్యూనిస్టు పోతరాజు తెలంగాణానుండి రావి నారాయణరెడ్డిని పిలిపించాడు ప్రచారానికి! అది పరిహాసానికిగాక ప్రదర్శనానికే ఉపకరిస్తుంది. ఇక పోటీ అల్లా చిట్టి, చలపతిరావులమధ్యనే అన్నమాట!

కమ్యూనిస్టు సహాధ్యాయి హరీంద్రనాథ ఛటోపాధ్యాయ పర్యటనలో 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అయిపోయింది! వచ్చే ఓట్లుగూడ వెనక్కుపోతున్నాయటం యీయన పర్యటన ఫలితంగా!

ప్రజాపార్టీ తులసీరావు మాత్రం సుశిక్షిత సైనికుడుగా నియోజకవర్గంలో ఓట్లమార్చి సాగిస్తుండే, గాంధీ సంఘం గోరాగారు. స్వయంగా ఉప్పు చేతబట్టి పాదచారియై ఓట్ల దప్పు కొడుతున్నాడు. ఇక నెహ్రూ పర్యటనానంతరం గాని రాజ్యసిస్హా అవకాశాలు లెక్కగట్టలేమంటారు. 12 సంవత్సరాల విచ్చిక వనవాసం నుండి రాజకీయాలలో ప్రవేశించిన భారతీదేవి - రికే లెటర్ భావ్యం టారు!

---

### గాంధీ అర్బన్‌బ్యాంక్ రద్దు?

కూడికోసం సోదకపోతే పాత రంకు లన్నీ బయటపడ్డాయట. అట్లే అయింది విజయవాడ పి. సి. సి. స్టోర్సుతో(రబూస్సు కోవాలనే పేరాశతో యిప్పటించిన వారి పేర్లు కొత్తకొక్కర్ల జాబితాలో రావుతో దలచిన అట్టా రత్తయ్య ప్రభృతుల ప్రయత్నమంతా! తిరిగి తిరిగి అసలుకే ఎసరొచ్చింది!

రత్తయ్యగారు అధ్యక్షులుగావుంటున్న గాంధి అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ వ్యవహారాలు మున్సుఖుకోకవచ్చి విచారణ, సంజాయిషీలలోకి దిగింది! త్వరలో బ్యాంక్ మేనేజిమెంటుగూడ రద్దయితే ఆశ్చర్యంలేదు!

---

# బజావో ఢంకా!!




కాంగ్రెస్‌ఢంకా గొట్టరా — యితర కక్షలన్నీ ఉత్త ల్లొట్టరా!

తుఫాను అల్లకల్లోలాలమధ్య బ్రిటిష్ ప్రభుత్వం నట్టడవిలోవదలి పెట్టిపోతే యే ఆటు పోటూ లేకుండా ఫకడ్‌బందీగా విదేశాలు నివ్వెర పొయ్యేట్టు ధీమాగా పరిపాలన నడపగలిగింది కాంగ్రెసుపక్షమని ఢంకాగొట్టరా!

తీక్షణమైన కోరలుగల 600 స్వతంత్ర సంస్థానాధీశ్వరుల మూకుటిప్పి, గొల్సులుతెగ్గించి ప్రజల ధనమాన ప్రాణాలమీద వదలిపెట్టబోతే, ఒక్కరక్తపుబొట్టు చిందకుండా, ఒక తల పగలకుండా 600 సింహాలను కట్టి బంధించి కోరలుపీకి సాధుభక్కి నేర్పింది కాంగ్రెసు ప్రభుత్వమని ఢంకా బజాయించరా!

పాకిస్థాన్ నుండి తరుమబడిన కోటిమంది ప్రజకు అన్నము-బట్ట-తలదాచుకోను యిల్లిం వృత్తిని చూపినవారెరా! అనిపించింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఢంకాగొట్టరా!

అన్ని రాష్ట్రాల్లో వర్షాలు మృగ్యమైపోయి సంవత్సరానికి 50 లక్షల జనాభా పెరుగుతూ పంటలులేక క్షామదేవత 35 కోట్ల ప్రజలను కబళింప నోరుతెరుస్తుంటే దానినోట మట్టిగొట్టి ప్రపంచంమీద అన్నిదేశాలనుండి రెండింతల ధరకు ఆహారపదార్థాలు తెప్పించి, తక్కువ ధరకు అమ్మించి 10 వేల లక్షల రూపాయల నోటును ప్రభుత్వం భరిస్తూ ఒక్కప్రాణిని కూడా చావకుండా యీనాటివరకు కాంగ్రెసు ప్రభుత్వం కాపాడుతున్నదని ఢంకాగొట్టరా!

జమీందారులు కాలభైరవులవలె రైతాంగాన్ని పీక్కుతింటూ పండినగింజలను కాస్త కన్నెత్తిందనే దిగ్గొడుతుతూ వ్యవసాయాన్ని నిరుత్సాహపరుస్తూ, దబ్బంతా భోగవిలాసాలకు ధారపోస్తున్న మధ్య దళారీవర్గమైన జమీందార్లనంతా (ఒక్క బెజవాడ రామచంద్రారెడ్డిగారి కుటుంబానికి సంబంధించిన గ్రామాలను తప్ప) పీకివేసి, రైతుల నమరసపరుస్తూ, తీవ్రతరమైన సంస్కరణల అమలుపరచు పథకాన్ని తయారు చేస్తున్నది కాంగ్రెసు ప్రభుత్వమని సగర్వంతో ఢంకాగొట్టరా!

కాంగ్రెసు ప్రభుత్వం యీ నాలుగేండ్లలో కొండలంటి అడ్డంకుల తెగగొట్టి పైకెప్పిన యెన్నో అద్భుత కార్యాల చేసిచూపెట్టింది. ఇంకా చేయబోతున్నదని విజయఢంకా గొట్టరా!

కాంగ్రెసు కష్టించి చేసిచూపింది, యితర పక్షాలు దూరంగావుండి, సాధ్యాసాధ్యాలు తెలియక, తెల్లకాగితాలమీద పల్లగీతలుగీచి చూపుతున్నవి అని ఓటర్లు తెలుసుకొని కాంగ్రెసుకే ఓటిచ్చి గెలిపించమని విజయ ఢంకా మోగించరా తమ్ముడా!

# ఇష్టాగోష్ఠి

క్రోలనార్

## రాజకీయ ప్రత్యర్థులకు కమ్యూనిస్టు దేశాలలో లేని సౌకర్యాలు!

—*—

ఎంత పచ్చిఅబద్ధమయినాసరే, ఒకటికి పదిసార్లు బల్లగుద్దిచెప్తే, వినేవారిలో కొందరికైనా బుర్ర తిరుగుతుంది. నిజానిజాలు తెలియని అమాయకజనుల విషయంలో ఇక చెప్పాలా?

ప్రపంచంలో అబద్ధాలను, నగ్నసత్యాలుగా చిత్రించి, నమ్మించగల మేటులున్నారు. ఆటు

1947 ఆగస్టు 15 తేదీవరకూ బ్రిటిష్ దాస్యపాలన వుంటూవచ్చిందిగదా యిని దీపావళి మహోత్సవం చేసుకుంటూంటే... స్వాతంత్ర్య వ్యతిరేక ప్రదర్శనలు, సమ్మెలు జరుపుతూ గడించిన దొహాబుద్ధులు రెయింటికి యింకా కల వరే గలరు.

స్టాలిన్ విధానాలను విమర్శించిన పాటి విప్లవ వీరులు ట్రాట్స్కీ, బుఖారిన్ లాంటి మేటినాయకుల ఫాసిస్టుకాలరాయుర్వులమైనాయి. ఇక సామాన్యఅనుచరులమాటేమిటి? ఇంకా పెదరు సిద్ధాంతాలను, టెక్నీషియన్లు, ప్రభుత్వోద్యోగు లను, పార్టీ ప్రముఖులనూ యిదే విధంగా నేమ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారనే 'దేశద్రోహ' నేరంతో తుపాకీచుకేది! కోరంలోనే బలిపెట్టబడినవారు?

అదంతా గత చరిత్ర అనుకుందామా అంటే యిటీవలనే పదవైనాల్గున్నా అక్రమంగా ప్రజలా కృతనాలయుచ్చారు! ఒక్క అంటే రాష్ట్రం లోనే లక్షమందిని దేశద్రోహులుగా చిత్రించి వారి నందరిని నిలువునా నిప్పుల దీవుల్లో ప్రాణా లు తీశారు. 'దేశద్రోహులు' అని పేరుపెట్టి రాజకీయ ప్రత్యర్థుల ఆస్తిపాస్తులన్నింటిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని, వారందరిని అర ణ్యాల పాలుచేశారు!

అనిధంగా-రాజకీయ ప్రత్యర్థుల పణచివేయుట లో బయలుదేరిన దౌర్జన్యదమనకాండద్వారా ప్రజానీకాన్ని భీతావహులచేసి దాసదాసు

> ### మనరాష్ట్రం ముందడుగు
>
> ఈ నాలుగు సంవత్సరాలలో అన్ని రాష్ట్రాలకంటే మనరాష్ట్రం ఎన్నో విషయాల్లో ముందడుగు వేసింది.
>
> - జమీందారీ విధానం పూర్తిగా రద్దయింది మనరాష్ట్రంలో!
> - మద్యనిషేధం సంపూర్ణంగా అమలు జరి పింది మనరాష్ట్రం!
> - స్త్రీజనాభ్యుదయంకోసం ప్రత్యేక శాఖ నెలకొల్పింది మనరాష్ట్రం!
> - జాతీయ సాహిత్యాభివృద్ధికి ఆస్థాన కవుల నేర్పరచింది మనరాష్ట్రం!
> - కార్యనిర్వాహకశాఖనుండి న్యాయ శాఖను వేరుచేసింది మనరాష్ట్రం!

రాలు చేస్తూనికోటానికి, దీనినిందుకోటానికి రష్యనులు పూనుకొన్నారు. ఏమాత్రం కాలాన్ని కూడ దీనికై వారు వినియోగించరు."

# పాములను పాలుపోసి పెంచే ప్రజాస్వామికం!

## వ్యక్తిస్వాతంత్ర్యం పేర దేశద్రోహాలకు లైసెన్స్!

హిట్లర్ జర్మనీలోనూ ఇటుస్టాలిన్ రష్యాలోనూ కూడ.

అనుమానాలు సావాసం చేస్తే, వారు వీరా కారని మనోరు పిచ్చివారయిఉన్నారా? అప్ప రాలా అదినిజం! హిట్లర్ జర్మనీతో రెండేళ్ల స్నేహం ...... అందులో భుజంభుజం గల్పి దైత్రయాత్రసాగించటం...ఇక హిట్లర్ లక్షణా లన్నీ బాగాపట్టుపడటం అబ్బురంగాదు.

అసలే కోతి ... దానికితోడు నిప్పులు త్రొక్కింది. అలాంటి కోతి యెలా చిందులే స్తుందో వూహించుకోండి! అదేవిధంగా అసలే అబద్ధాలరాయుళ్ళు: దానికితోడు అబద్ధాలరా యుళ్ళ నేస్తం! అంటే అపాదమస్తకం అబ ద్ధాలే గదా!

ఇక ఆ మూర్తీభవించిన అబద్ధాల మూర్తి కివ్యగుణం సంగతి చూచుకోండి. అది చూచి రష్యాకే కాల్చివచ్చే నరుకు. ఈలాంటి వాళ్ళు అబద్ధాలాడటానికి అంతూ పంతుగాని, తలా తోకగాని వుంటుందేమో వూహించండి!

◆◆ ◆◆ ◆◆

మనదేశంలో గాబట్టి యీ దేశద్రోహులైన విదేశీ మానవపుత్రులను మననివ్వంగాని, ప్రజా స్వామికంలో భక్తి విశ్వాసాలు లేని మరే దేశ మైనా మననిచ్చేదేనా?

కండ్లారచూడలేదా రష్యాలో యేమి జరి గిందో? నవచైనాలో యేమి జరుగుతూవున్నదో చూడటంలేదా? సోవియట్ సామ్రాజ్యంలోని తూర్పు యూరప్ రాజ్యాలలో యేమి జరుగు తూన్నదో గమనించడంలేదా?

ప్రభుత్వ పెత్తందార్ల విధానాలను, ప్రణాళికలను ప్రశ్నించే వాడు, అవకాశం అక్కడ ప్రాణంమీద ఆశగలవారికి లేనేలేదు!

◆◆ ◆◆ ◆◆

రిజిస్టర్డు నెం. 102293

శివాజీ



సుగంధ

వక్కపొడి

> ### సోషలిజం సంస్థాపనే కాంగ్రెస్ లక్ష్యం
>
> —పండిట్ నెహ్రూ—
>
> ఎంత త్వరితంగా సాధ్యమైతే, అంత త్వరితంగా ఇండియాలో సోషలిజం సంస్థా పించాలనే నా వాంఛ. అయితే అది నినా దాలవల్లగాని, మంత్రాలతోగాని గారడీవల్లగాని జరిగేపనిగాదు సోషలిజం అనే మహాభవనాన్ని ఒకరాతిపై మరొకటి క్రమక్రమంగా పేర్చటం ద్వారా మాత్రమే సాధ్యమౌతుంది.
>
> సోషలిస్టు పార్టీ లక్ష్యాలతో చాలా వరకు నేను యేకీభవిస్తాను. కాని వాస్తవిక జగత్తులోగాక, ఆకాశపథంలో ఆ పార్టీ విహరిస్తున్నదనే ఆ పార్టీపై నా ఫిర్యాదు!

ఇగను, నోరుమెదపి రాజకీయాలు చర్చించ టానికిగూడ వీలులేనిలోస్తులుగాను చేసివేశారు.

◆◆ ◆◆ ◆◆

ఇదంతా నేను ఇక్కడకూచొని వూహించి, వ్రాసిన కల్పనాకథ అనుకుంటారేమో! కాదు. రష్యాను చూచివచ్చిన మహానుభావులు చెప్పిన మాటలు, రష్యన్ గ్రంథాల సారాంశమే యిదంతా. ఈ సత్యాన్నే యిటీవల ఆంధ్ర దేశమంతటా మన కమ్యూనిస్టులచే బ్రహ్మరథం పట్టించుకొని ఊరేగిన యమ్. యన్. కృష్ణన్ కూడ కొంతగా బయటపెట్టాడు.

ఆయన చెప్పిందిది:-

"పనికి దొంగగావుండటం రష్యాలో ఒక గొప్పనేరం. పట్టుబడిన పనిదొంగలు ప్రతి చోట. రాజకీయాలు, యితర పబ్లిక్ వ్యవహా

ఇక దీనిభావంబు, కర్తవ్యంబు ఊహ్యంబులేగదా!

◆◆ ◆◆ ◆◆

కమ్యూనిస్టులు పెత్తనంచేస్తూన్న దేశాలలో వ్యక్తులకు, సంస్థలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు, వాక్సభా సంఘటనా స్వాతంత్ర్యాలు మృగ్య ములు! ఆదేశాలలోవున్న స్వేచ్ఛల్లా ఒకటే-అది ప్రభుత్వానికి తందానపాడే స్వేచ్ఛ, ప్రభుత్వప్రేరిత, పోషితసంఘాలు, సంస్థలలో సభ్యులుగావుండి ప్రభుత్వ ఆజ్ఞలను పాలించే స్వేచ్ఛ. ప్రభుత్వ ప్రచారాలకు బాకాలూదే స్వేచ్ఛ...ఇవే వున్నాయిగాని, మనదేశంలో లాగా ప్రభుత్వ విధానాలను విమర్శించటం, ప్రభుత్వ ప్రణాళికలకు ఆటంకాలు కల్గించే సమ్మెలుచేయుటం, విధ్వంసక కృత్యాలు సాగిం చటం, ప్రభుత్వంపై దౌర్జన్యపూరిత తిరుగు బాటుచేసే స్వేచ్ఛ, అవకాశాలు యీషన్మాత్రముగూడ లేవు. హైపెచ్చు సమ్మె ఒక నేరం కూడాఅక్కడ!

అక్కడెక్కడాలేని సౌకర్యాలు, ప్రజా స్వామికం, వ్యక్తిస్వాతంత్ర్యం అనే పేరుతో యిక్కడకల్పించి, పాములను కాంగ్రెసుప్రభు త్వం పాలుపోసి పెంచుతున్నదే ఆశ్చర్యకర విరా టితం. అంతేగాని గోబెల్సులాంటికూటకక్షల ప్రచార కిటుకులలోపడిపోయి, యదార్థమును గమనించకపోవటం క్షేమకరంగాదు.

◆◆ ◆◆ ◆◆

ఈ ఉపోద్ఘాతమంతా యెందుకు చెప్పవలసి వచ్చిందంటే, "దొంగను దొంగాఅంటే యెలా గోపంవచ్చి యెదురుతిరుగుతాడో అదేవిధంగా కమ్యూనిస్టుల దౌర్జన్యపంథాను లోకానికిచాటు తూన్న వారిపై విరుచుకపడుతున్నారు. అడ్డ మైన బూతుల పంచాంగంతో అసభ్యంగా!

1952 దగ్గరపడుతూన్నా, యింకా ప్రజలు పాతికో, నీతికో తెలుసుకోలేని అజ్ఞానం లోను, అమాయకంలోను వున్నారను కొని కాబోలు నాల్గుకాలాలు కిరాయిచేసుకున్నారు!

కమ్యూనిస్టులకేమో అన్నం పున్నె మెరుగని కత్తిరులటు! దౌర్జన్యకాండంతా ప్రభుత్వమే ప్రారంభించి, భీభత్సం తెచ్చిపెట్టిందంటు! పాపం, అసలు సంగతేదనికి తెలియదనో?

——

# నేటి పూతమెరుగుపార్టీలకు మోసపోయి చరిస్తే మనకుమనం ద్రోహంచేసుకోవడమే!

**కాంగ్రెస్‌కు ఎందుకు ఓటుచేయాలె? (4)**

భారత దేశ ప్రధానమంత్రిగా పేరొందిన మాజీ బ్రిటిష్ రక్షణమంత్రి షెథిక్ లారెన్సు ఢిల్లీనుండి వెలువడే "హిందూస్థాన్ టైమ్సు" పత్రికా విలేఖరి అడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ అన్నాడు. "యుద్ధం ముగియగానే ప్రపంచాన్ని అనేక భీకరసమస్యలు చుట్టుముట్టినవి. అందులోను 1947 తరువాతి సంవత్సరాలు యూరప్ కేగాక ఆసియాఖండాన్ని కూడా జీవన్మరణసంధ్యలో ముంచివేసిన పరిస్థితులు తారసిల్లాయి. ముఖ్యంగా భారతదేశం ఎదుర్కొన్న సమస్యలు బహుళాలు; క్లిష్టాతిక్లిష్టాలు అని చెప్పవలెను; అట్టి సమస్యలన్నిటినీ అధిగమించి భారతదేశం పురోగమన మార్గాన ముందుకు నడిచిందంటే, అది కాంగ్రెసు కార్యకర్తృత్వం ఎడల భారతప్రజలకువున్న అనన్యమైన భక్తివిశ్వాసాలేకాని అన్యం కాదు. ముఖ్యంగా కాంగ్రెసుసంస్థ మహదాశయాలు, నెహ్రూజీ మహోన్నతవ్యక్తిత్వమూ ఈ సందర్భంలో అభినుతినీయాలు.

* * *

మనిషి విలువను నిరూపించేవి ఆతని ఆదర్శాలు; అతడి నడతలే అందుకు కొలతబద్దలు. అల్లే, సంస్థపట్లకూడా ఆదర్శాలు, చేతలు కొలతబద్దలుగా ఉపకరిస్తాయి.

## ప్రత్యేకప్రాభవం గలది కాంగ్రెస్ మహాసంస్థే

కాంగ్రెసు మహాసంస్థ అంగసర్వస్వం ఒక ప్రత్యేక ప్రాభవంగలది. ప్రపంచములో రే యితరసంస్థకూడా తొక్కని క్రొత్త పంథా తొక్కిన మహాసంస్థ అది! 'అహింస'ను ఆయుధంగాను, 'సత్యము'ను ఆదర్శముగాను గొని 'ప్రజాసేవ'ను ఆచరణరీత్యా సాధించిన మహాసంస్థ కాంగ్రెసు. ఈ విషయం కేదు క్రొత్తగాచెప్పవలసిన అవసరంలేదు. కాని కాంగ్రెసు సంస్థకుగల ఆదర్శాలు — ఆచరణలు పరదేశీయుల ప్రశంసనుకూడా అందుకొన్నాయంటే - అందుకు మరొక కారణమున్నది. షెథిక్ లారెన్సు చెప్పినమాటల్లో ఆ శుభగుణసంపత్తి కొంతవరకు వ్యక్తమైంది. ఏమంటే.

కాంగ్రెసు ఆదర్శాలు కేవలమూ భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యాన్ని సంపాదించడం మాత్రమే కాదు! స్వాతంత్ర్యానంతరం ప్రజాభ్యుదయానుగుణంగా దేశవ్యవస్థ మార్పు పొందడంకూడా ఐవుంది. స్వాతంత్ర్య సంపాదనాపూర్వం కొన్ని ఆశయాలను, సిద్ధాంతాలను పేర్కొనడము; స్వాతంత్ర్య సంపాదనానంతరం వేరుగా మరికొన్ని ఆశయాలను, సిద్ధాంతాలను ఏకరువు పెట్టడము-ఇది ప్రపంచ చరిత్రలో ఇతర సంస్థలుచేసినపని. కాని, కాంగ్రెస్ మహాసంస్థమాత్రం, స్వాతంత్ర్యోద్యమ, తదనంతరం కాని భద్రతకు, దేశాభివృద్ధికికూడా ఉపకరించగల ఆశయాలను, సిద్ధాంతాలను స్వాతంత్ర్యసంపాదనాపూర్వం కొన్ని పదుల ఏండ్లకు ముందుగానే కాంగ్రెసు నిర్వచించి ప్రకటించింది.

## ఆశయంలో, ఆదర్శంలో, బాధ్యతలో కాంగ్రెస్ వినా మరొకపార్టీలేదు!

ఎప్పటికీ, ఏ నాటికీ మార్పునకవసరంలేనివా మూలాశయాలు అంటే, వాటి పవిత్రత అర్థం అవుతుంది!

ప్రాణాలర్పించిన మహాత్ములసేన తరుణమాసన్నమైనప్పుడైనా, నాటి స్వాతంత్ర్యసమరంలో వెనుకంజవేయక, ఆశయాలకు కట్టుబడి అచంచలంగా ఎట్లు నిలిచిందో - స్వాతంత్ర్యసంపాదనానంతరం వచ్చి పైబడిన మహోపద్రవాలను కూడా, ఆశయాలకు కట్టుబడి అచంచలంగా నిలిచి అట్టి వాటినెదుర్కొన్నది! స్వాతంత్ర్య సంపాదనకు మాత్రమేగాక, దేశాభ్యుదయానికి కూడా కృషిచేయవలసిన మహాసంకల్పమే కాంగ్రెసు ఆశయనిర్వాహకులకు తెలుసు. అందువల్లనే కాంగ్రెసు అంగనిర్మాణాన్ని అట్టి పవిత్రాదర్శాలతో సాగించి ప్రవర్తించారు. కనుకనే స్వాతంత్ర్యం లభించిన తొలిదినాలలో ప్రాప్తమైన ఇక్కట్టులనుండి దేశాన్ని కాంగ్రెసు రక్షించగలిగింది!

దేశవిభజన ఫలితంగా ఏర్పడిన కాందిశీక సమస్య హిమాలయ తుల్యమైనదికదా! పాకిస్థాన్ నుండి పారిపోయివచ్చిన లక్షలకొలది ప్రజలకు ఆవాసం కల్పించడము, వారికి జీవనోపాధికి తగిన వృత్తులను చూపడము మొదలైన కార్యాలను చేయుటానికి కాంగ్రెసు ప్రభుత్వాలు అపారంగా కృషిచేశాయి. "కోఆపరేటివ్ [illegible] సొసైటీ"లను కట్టించి ఉత్పత్తి కార్యకలాపాలను ఏర్పరచి, వాటిద్వారా కాందిశీకులలో నైరాశ్యాన్ని తొలగించి, వారిని భారతదేశ పౌరులుగా మార్చడానికి కాంగ్రెసు చూపిన సహనము, సేవాపటిమ ప్రశంసనీయమైనది! ఈ కార్యభారమే ఇతర పార్టీలలో, లేక ఇతరసంస్థల చేతిలోనో, లేక, బాధ్యతారహితమైన రాజకీయపక్షాల చేతిలోనో పడివుండినట్లయితే,

—తరువాత 10 వ పేజీలో



# కృష్ణలో అప్పుడే డబ్బుసంచులు విప్పుతున్నారా?

ఆంధ్రాక్రిసెంట్ జన్మదాతలు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అస్వస్థులై వుండటంవల్ల — వైద్యులేగాదు; జ్యోతిష్కులుకూడా నాడి చూచి నాడెంకొంటున్నారు.

కాళాజీ అస్వస్థతకు కారణం 'ఆంధ్రాక్రిసెంటు'ను ఆయన పుట్టించినవేళ విషఘడియ అన్నారట! ఆ విషఘడియలు వెదికికొట్టి దిమ్మల్లాగే యింత అస్వస్థత కలిగిందట!

ఒక జ్యోతిష్కుడు యిలా అంటూవుంటే, మరో ఆంధ్రాకు చెందిన వ్యక్తి "కాదయ్యా, అదికాదు కారణం. 'ఆంధ్రా' అనే శబ్దమే యింతచేసింది. 'ఆంధ్రా' శబ్దంవున్న ఏసంస్థ బాగుపడింది? చూడు కావలిస్తే" అని వ్యాఖ్యానము చేశాడట! ఈ రెండూవిన్న మరో రామరాజ్య పరిషత్తు తాలూకుమనిషి "అన్నీ, యీ కారణాలు ఏవీ కావు. ఆయన పౌరాణికసంబంధమైన తప్పుచేస్తున్నాడు. ఆనాడు భీష్ముడిపై యుద్ధానికివచ్చిన పరశురాముడిమల్లె ఈయన శిష్యుడు చిట్టిమీదికి కత్తిదూయడానికి రంగంలోకి వురికాడు. మరి పురాణసత్యాలను మరిచిపోతే కలిగే పరిణామం కాదా యిది?" అని సమర్థించడం ఆరంభించాడట!

ఇన్నిరకాల విమర్శలు బైలుదేరటంవల్ల కాళేశ్వరరావుగారికి గంగవెర్రులెత్తి అసలు తన శిష్యశిక్షణ్నే ఉపసంహరించుకోవాలని చూస్తున్నాడట! మరి తెరవెనకాల ఏమిజరుగుతుందో...! ఇంతకీ ఆనాడు ప్రజాపార్టీలో చేరటానికి కాళాజీ ప్రయత్నించుతూవుంటే, ప్రకాశంపంతులు "ఆయనను నేనేంచేయలేను, ఆయన్ని యిక భగవంతుడే రక్షించాలి" అని అన్నట్లు... అంతేకాదండి మరి!!

* * *

అడుసుమిల్లివారు రూపాయల దొంతర్లను అచ్చులు అచ్చులుగా విరజిమ్మడానికి పుణ్య

## వినదగిన విషయాలు

మించగానే గుడిసెలో పోరు బైలుదేరిందట! అంతట, ఆ గుడిసెలోనివాళ్ళు, యిప్పుడిక ఏమి చెయ్యడానికీ చేయిఆడక, "అయినా త్రొక్కేలే కాలు కడిగేలే" అని విస్తుపోతున్నారు.

ఓపక్క యిలా విస్తుపోవడాలు ఎక్కువవుతూవుంటే, మరోపక్క అస్తుల కంచకాలుకూడా బరిమీదకు ప్రాకుతున్నాయి!

ఆహా ఎన్నికలు చివరకు కొంపల్ని వెన్నులోకి తీసుకొస్తున్నాయికదా అని నిర్వేదపొందడమెందుకంటే ఎన్నికలకేవి ఓచిన్న సన్నికల్లు కంటిదండీ.

* * *

కాంగ్రెసును వ్యతిరేకించే ఇతర పక్షాలవారు తమలో తాము ఎన్నికల ఒప్పందాలు కుదుర్చుకోవడం సాగుతూవుంటే కొందరు ఆశ్చర్యపోతున్నారు. ఏమంటే, "ఈ పక్షాలవారు

—తరువాయి 5 వ పేజీలో



విజయనగర సామ్రాజ్య వైభవమును ప్రతిబింబింపజేసే వాహినివారి 'మల్లీశ్వరి'లో ఒకదృశ్యం.

## నీటిపారుదల, విద్యుచ్ఛక్తి విషయంలో అన్నిరాష్ట్రాలకు మద్రాసు నాయకత్వం!

మొత్తం అభివృద్ధి కార్యక్రమాలన్నిటి క్రింద అవుతున్న ఖర్చులో నూటికి 50 రూపాయలు మన రాష్ట్రం నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకై ఖర్చుచేస్తున్నది. ఈ విషయంలో మనరాష్ట్రం ఎంత ముందంజవేసివుంటేది, ఇతర రాష్ట్రాలను పోలిస్తే తెలుస్తుంది.

బెంగాలులో 100 కి 7 రూపాయలు, బీహారు 12; బొంబాయి 29, మధ్యప్రదేశ్ 30, ఒరిస్సా 22, ఉత్తరప్రదేశ్ 41 రూపాయలు ఖర్చుచేస్తున్నాయి.

# ఎన్నికల్లో 'కామెర్లరోగుల' ప్రచారం

స్వర్గీయ రూజ్‌వెల్టు సభాపతి ఎన్నికల ప్రచారంకోసం బైలుదేరాడు. ఒక పల్లెటూళ్లో ఒక పెద్దకుటుంబంవారిని పలకరించటానికి గుమ్మంవద్దకు వెళ్ళేసరికి చంటికుర్రవాడు, ముక్కునిండా ఇంత చీమిడికారుస్తుంటూ, ఊర్పాని ఆడుకుంటున్నాడు. వెంటనే రూజువెల్టు, తన జేబులోంచి జేబురుమాలుతీసి వాని ముక్కుతుడిచి, ఆ రుమాలును తిరిగి జేబులో కుక్కుకున్నాడు. ఇదంతా చూస్తూవున్న ఆ కుర్రవానితల్లి ఆతురతగావచ్చి, రూజువెల్టు ఔదార్యానికి ఆశ్చర్యపోయి, థ్యాంక్సు చెప్పింది. చెప్పటమేకాదు; ఆ గ్రామంలో రూజువెల్టుతరఫున, అడక్కుండానే ఏజెంటుగా పనిచేసి ఓట్లు సంపాదించిపెట్టింది.

## ఊసుపోక

ముక్కుచీమిడి తుడిచినట్టి చెప్పుకే, అన్నిటా ప్రయోగించి, రూజువెల్టు, ఎన్నికలలో ప్రత్యర్థులను తుడిచిపెట్టాడు. అందుకే, చనిపోయిన వెండల్ విల్కీ అన్నాడు "రూజ్‌వెల్టు ప్రజాసేవ చేయడం ద్వారా గాక, నటించి అమెరికా నాయకత్వాన్ని అర్జించాడు" అంటూ వాపోయేవాడు—

* * *

రూజ్‌వెల్టు అంతటివాడు ముక్కుచీమిడి తుడిస్తే—

ఫ్రాన్సు అధ్యక్షుడు ఆరియాల్ ఎన్నికలు వస్తున్నాయనగానే, ముందుగానే బెల్జియం పల్లెసీమల్లో పర్యటనలు ప్రారంభించేవాడు. ఒకసారి, ఓ పేదరాలు కూరలు మోసుకుంటూ ఇంటికి వెడుతూ ఆయాసంతో కొట్టుమిట్టాడుతుంటే, ఆరియాల్, ఆమెమీద జాలి చూపులు ప్రసరిస్తూ కూరల సంచీ ఆమె ఇంటి వరకూ మోసుకు వెళ్లాడు.

* * *

ముక్కుచీమిడి తుడవటం, కూరల సంచీ మోసుకు వెళ్లడం వంటివేకాదు; ఎన్నికల ఎన్నెన్నో సోకినవాళ్లు ముద్దాడటానికికూడా వెనుదీయరనేది అత్యుక్తికాదు! దానిల్లు బంగారమైతే, ఆ అధికార వ్యామోహం ఎన్నిగడ్డిలపైనా కరిపిస్తుంది—

ఇంకా అనుమానముంటే, గవర్నర్ మోడీ ఆమధ్య చెప్పలేదుటండీ— పెళ్లిళ్లు కుదర్చటం, పుట్టినరోజు పండుగలకు ఆశీర్వాదాలు పంపటం, భార్యాభర్తల తగవులను తీర్చటం, మొదలైనవి చేస్తేనేగాని నా గవర్నరు పని నిలిచేట్టులేదే!! అని!!!

* * *

ఈ కథలు విన్న తరువాత, ఈనాడు ఎన్నికల ప్రచారకులు చెప్పేమాటలను విని మనం వింత పడనక్కరలేదేమో అనిపిస్తుంది!

'గవర్నర్ల జీతాలను ఐదువందలకు తగ్గించి, గవర్నమెంటు ఆఫీసు భవనాలన్నిటినీ హాస్పటళ్ళక్రింద మార్చేస్తాం' అంటూ ప్రజాపార్టీ అభ్యర్థి ఉపన్యసిస్తూవుంటే—

'గవర్నర్ హోదాను నిలపటానికి ఐదువందలు చాలక, ఆయనకుకూడ లంచాలనుమరిగిస్తావా?' అని ఒకసభికుడు — 'ప్రభుత్వభవనాలను ఆస్పత్రులక్రింద మార్చేస్తే ప్రభుత్వకార్యాలయాలను ఎక్కడ పెడతావ్?' అంటూ మరోసభికుడు అడిగిన ప్రశ్నను విని కూడా వినిపించుకోనట్లు నటించాడా కాంగ్రెసుపార్టీ సభ్యత్వ అభ్యర్థి! అతగాడి బాధ్యత ఎటువంటిదో అక్కడే అందరికీ అర్థమయిపోయింది!

* * *

—తరువాయి 9 వ పేజీలో


కామినియా నూనె (రిజిస్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

అన్ని షాపులలోను దొరుకును.

AGTS:-Anglo-... Chemical Co., BOMBAY.

దక్షిణ పార్లమెంటు నియోజక వర్గం

★ ఏటేటా 60 వేల దేవాదాయం దిగమ్రింగుతూ,
★ పూర్ హవుస్ పుణ్యాన లక్షాధికారులై
★ ఈనాటికి యకరాకు 90 రూ॥లు శిస్తులుగుంజే

ళర్యులుగా వుండి, పరాయి పాలనకు మద్దతు జేసి, శాశ్వతంగా బ్రిటిష్ ప్రభుత్వాన్ని నిల బెట్టడానికి కట్టుబడ్డన్ని, జమీందారుల మూఠా నంతా కూడగట్టుకొని, రైతాంగాన్ని, సామాన్య ప్రజలను పీడించుకతిన్న మహానుభావులు. బ్రిటిష్ ప్రభుత్వానికి వీరు చేసిన అధిక సేవకు మెచ్చుకొనే సామాన్యంగా యెవ్వరికీ యివ్వని C. B. E. బిరుదాన్నిచ్చి, సత్కరించారు.

స్వరాజ్యం వచ్చిన తర్వాత జాతీయాభిమానం కలవారందరూ త్యజిస్తుంటే, ప్రభుత్వం ఏటి విలువ పోయిందని చెప్తున్నా, యీనాటికి గూడ ఆ బిరుదును పరిత్యజించడానికి మనసొప్పక, ఆ బ్రిటిష్ ప్రభుత్వాన్ని తిరగా రప్పి ప్రాపునే ధ్యానంతోనే కాలోలు ఢిల్లీ పార్ల

# ★ రామచంద్రా రెడ్డిగారికి ఓటివ్వడమంటే ★

రామచంద్రా రెడ్డిగారిది జమీందారీ కుటుంబము. ఉదయగిరి నవాబును పట్టింది గ్రామాలు సంపాదించుకున్న ధర్మచారుల కుటుంబమది! దౌర్జన్యంలో యీ కుటుంబం పెట్టినది పేరు. నిన్న మొన్న, యీ దినంవరకు వీరి కుటుంబాలు చేసే అక్రమాలు వర్ణనాతీతం. రెండు మాసాల క్రితం పేదవాళ్ల కొంపలు వూడబెరికి, సామాన్లు బండ్ల మీద తోలుకొనిపోయి, పేదప్రజలను నిలవ నీడలేకుండా చేసిన చరిత్రమే వీరి దౌర్జన్యానికి నిదర్శనం. ఇంకా కావాలంటే పోలీసువారి దగ్గర ఆ ఫోటోలుగూడా సజీవంగావున్నవి చూడండి!

వీరి జమీందారీ గ్రామాలలో వీరుచేసే అక్రమాలు కొంతటిగిరి. చౌర్యిలిగూడ చేసివుండరు: వీరి పాలనక్రిందవున్న చెన్నూరులో యకరాకు 90 రూ. శిస్తుగా ఈనాడు పెరిగియున్నది. శిస్తు తగ్గుదల చట్టం ప్రకారం యకరాకు 30 రూపాయలకు తగ్గిస్తే, అట్లా తగ్గించకూడదనివాదం చేస్తున్నారు!!

ఇలాంటి నిరంకుశ జమీందారులకు మీఓటు యిచ్చి, యీ స్వాతంత్ర్యదినాలలో పేద ప్రజలను, రైతాంగాన్ని అల్లాడించటం మంచిదా? ఆలోచించండి!

## 60 వేల వరుమానంవచ్చే దేవాలయాన్ని కబళించి కూర్చున్నారు!

ఇరోళ సాత్యదేవాలయం. కోదండరామ స్వామి అనే బ్రాహ్మణ్ణి హత్యచేసి, ఆ పాతకం చుట్టుకొని బాధిస్తే, ఆయన పేరుతో దేవాలయం కట్టించి, ఉపశమింప చేసుకున్నారట. ఈ దేవాలయానికి వున్న గ్రామాలు, భూములు మీద సంవత్సరానికి దాదాపు 60 వేల రూపా

★ పోయిన బ్రిటిష్ కొరివిని,
★ అభివృద్ధినిరోధక జమీందార్ను,
★ తిరిగి తెచ్చుకోవడమేగాక —,

చెన్నూరు గ్రామములో - ప్రక్క సర్కారు గ్రామంలో




ఎకరాకు తొంబయ్యి శిస్తురా-
అది—యిస్తేనురైతుకు పస్తురా-
అది—యివ్వకుంటే జబర్దస్తిరా-
నోరు—మెదిపితేను తన్నులొస్తాయిరాబాబు

ఐతానోయి బాలతమ్ముడా!
భాయానికుదండమ.

మెంటుకు వెళ్ళాలని ప్రయత్నించడం!

వీరిదుష్పరిపాలనను, వీరి చర్యలను గ్రహించే 1937 ఎలక్షన్లో 14 వేల మెజారిటీతో (గోపాల రెడ్డిగారికి 20,963 ఓట్లు. రామచంద్రారెడ్డిగారికి 7004 ఓట్లు) వీరిని ఓడగొట్టినారు. 14 సంవత్సరాలు ప్రజలకు మరుగైవుండి, పాతగాయాలన్నీ ప్రజలు మరచిపోయి వుంటారని, తిరిగా యీనాడు యెలెక్షన్ రంగంలోకి దిగినారు. ఆనాటి దేశభక్త్యానికి పనికిరానివారని, కాంగ్రెస్ తత్వమే మితవాదంగా వున్నదని ప్రజలు భావించే యీ దినాలలో ముందుకు రావటమంటే, ఆశ్చర్యకరంగా వుంది.

వ్యవసాయసంస్కరణలు:- స్వరాజ్యంవచ్చిన తరువాత సంస్థానాధీశ్వరులను — జమీందారులను తొలగించిన కాంగ్రెసుప్రభుత్వం వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టుటకు ఒక కమిటీని నియమించింది. దానిలో వీరొక సభ్యులు. ఆ కమిటీనివేదికలో వీరి అభిప్రాయం (డిసెంటుయిచ్చారు) చూచినయెడల యెంత సంకుచితమైనదో, యీఅభివృద్ధి కాంక్షిత దినాలలో వీరెంతవరకు ఉపయోగిస్తారో ప్రజలకు బోధపడుతుంది. కమ్యూనిజం యీ దేశంలో రాకుండా చెయ్యాలంటే ధనవంతుల స్వార

—తరువాయి 9 వ పేజీలో

మిత్రులకు—అభిమానులకు

మీ ఆదరాభిమానములను చూరగొన్న చంద్రారెడ్డి క్రొత్తమిలిటరీహోటల్

సరస్వతిలాడ్జి

తిప్పరాజువారివీధి—నెల్లూరు,
"జమీన్ రైతు" ఆఫీసు యెదురుగా
యిదివరలో రామమూర్తి హోటల్
ఉండిన భవనంలో
స్నానము—పడకసౌకర్యములు
ఉచితము.

## కాలచక్రాన్ని వెనక్కి త్రిప్పడమే అవుతుంది!

యల వరుమానం వస్తుంది. ఎన్ని దేవాలయ చట్టాలు వచ్చినా, యీ దేవాలయాన్ని ఆ చట్టాల క్రిందకు వర్తింపజేయకుండా తన పాత కౌన్సిల్ అధ్యక్షపదవి పలుకుబడితో యీనాటికి సాగిస్తున్నారు. చిన్న చిన్న దేవాలయాలకన్నిటికి యెక్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమిస్తుంటే 60 వేల వరుమానంవచ్చే యీ దేవాలయానికి నియమింపకపోవటం ఎంత ఘోరమో చూడండి. ఈ మొత్తంతో ఒకపాటి కాలేజీ నొకదానిని నడిపి వుండవచ్చు. కాని ఈ వరుమానమంతా వారాపి గర్భంలో జీర్ణమై పోతున్నది.

ఇది సహించలేక ప్రధానమంత్రిగా వున్న రామస్వామి రెడ్డియారు చర్య బుచ్చుకోడానికి ఉపక్రమించినదరుస్తుంటే- గోపాలరెడ్డిగారి మొత్తవాన్ని, నిష్పక్షికతను ఆధారంచేసుకొని తనకార్యం నెరవేర్చుకుని వచ్చారు.

తనకంట్లోరెండవ పబ్లిక్ సంస్థయొక్క ఆదాయము 60 వేల రూపాయలు స్వభక్షణమైపో తుంటే, తన పోస్టుభోగితాకూడదని నిష్పక్షి తత అనే ధర్మంకన్నా అవసరమైనదని హెచ్చరించటం గోపాలరెడ్డిగారి పొరపాటునే మేమంటాం.

ఇంకా దుర్మార్గం జరిగింది:- దేవాలయం తాలూకు భూములను తమపేర పట్టా చేసుకోవటం, కొన్నిభూములను విక్రయించటంగూడ జరిగింది జస్టిస్ పాలనలో! రెడ్డిగారి భూములు, దేవాలయంభూములు కలిసి మెలిసి వున్నందున పొరపాటుగా విక్రయించుకున్నదేగాని బుద్ధిపూర్వకంగాదని అధికార్లు సమర్థించి వదిలేశారు. ఈవిధంగా తమగ్రామాలు, తమకుటుంబాలు, తమ ఆస్తిపాస్తులు, తమ దౌర్జన్యాలు సాగడానికి శాసనసభ సభ్యత్వం కావలెనేగాని ప్రజాసేవకేమాత్రంగాదు. కావున వీరికి ఓటివ్వడమంటే స్వార్థపరులను, జమీందారులను, పబ్లిక్ ఆస్తిని స్వార్థానికి వినియోగపెట్టుకొనేవారిని ప్రోత్సహించినట్లవుతుంది.

జస్టిస్పార్టీ

ఈ వ జస్టిస్ పార్టీలో ప్రముఖ

★ ★ ★ ★ ప్రకటనదార్లకు ★ ★ ★ ★

తిరుగా దొరకని అవకాశం

మీ వ్యాపారం అభివృద్ధి కావాల్నా? మీ సంస్థ పేరు మారుమూల పల్లెలలో మోగాల్నా?

అట్లయితే ఈ ఎన్నికల సమయం తప్పితే ఇంతటి మంచి అవకాశం తిరుగా దొరకదు. ఈ సమయంలో మా పత్రిక పోని గ్రామం ఉండదు. చదవని వ్యక్తి కనపడదు.

అందువల్లనే తొందరపడండి!

వివరాలకు: మేనేజరు, జమీన్ రైతు - నెల్లూరు

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.